# పంచాయతీరాజ్ వ్యవస్థ

**1.** షెడ్యూల్డ్ ప్రాంతాలకు సంబంధించి పంచాయతీ విస్తరణ చట్టం – 1996 (PESA) విషయంలో సరైన వ్యాఖ్యలను గుర్తించండి.

1) స్వయం పరిపాలనను ఏర్పరచడం

2) దోపిడీ నుంచి గిరిజన ప్రజలకు విముక్తి కల్పించడం

3) గిరిజనుల సాంప్రదాయ హక్కులను గుర్తించడం

4) పైవన్నీ సరైనవే

**2.** స్థానిక స్వపరిపాలనా సంస్కరణలు ఎవరి కాలంలో ప్రసిద్ధి పొందాయి?

1) కనిష్కుడు　2) అశోకుడు

3) పులకేశి-1　4) రాజరాజ చోళుడు

**3.** పంచాయతీరాజ్ దేనికి సంబంధించింది?

1) గ్రామం, బ్లాకు, జిల్లా　2) గ్రామం, రాష్ట్రం

3) గ్రామం, జిల్లా, రాష్ట్రం　4) గ్రామం, రాష్ట్రం, కేంద్రం

**4.** రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఎవరు నియమిస్తారు?

1) కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్　2) ప్రధానమంత్రి

3) రాష్ట్ర ప్రభుత్వం　4) భారత ఆర్థిక సంఘం

**5.** 73, 74 రాజ్యాంగ సవరణల కింద రాష్ట్ర ఎన్నికల సంఘం వేటికి ఎన్నికలు నిర్వహిస్తుంది?

1) పంచాయతీరాజ్ వ్యవస్థలకు మాత్రమే

2) సహకార సంఘాలకు మాత్రమే

3) రాష్ట్ర శాసనమండలికి మాత్రమే

4) పంచాయతీరాజ్, మున్సిపల్ వ్యవస్థలకు

**6.** జిల్లా పరిషత్ అధ్యక్ష ఎన్నికలు ఏ పద్ధతిలో నిర్వహిస్తారు?

1) ప్రత్యక్ష　2) పరోక్ష　3) నామినేటెడ్　4) ఏదీకాదు

**7.** 73వ రాజ్యాంగ సవరణ ప్రాముఖ్యం?

1) మున్సిపాలిటీలకు రాజ్యాంగ రక్షణ కల్పించడం

2) పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగ రక్షణ కల్పించడం

3) రాజకీయ కార్యనిర్వాహకులకు రాజ్యాంగ రక్షణ కల్పించడం

4) రాజకీయ కార్యనిర్వాహకులకు రాజ్యాంగపరమైన హక్కు కల్పించడం

**8.** పంచాయతీరాజ్ వ్యవస్థలకు సంబంధించి 73వ రాజ్యాంగ సవరణ చట్టం మన దేశంలో ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

1) 1992, నవంబరు 27　2) 1993, ఏప్రిల్ 24

3) 1994, మార్చి 16　4) 1995, జూన్ 18

**9.** పంచాయతీ మెంబర్లను అనర్హులుగా ప్రకటించే అధికరణం?

1) 243 E　2) 243 F　3) 243 C　4) 243 D

**10.** పంచాయతీలకు పన్నులు విధించే అధికారాన్ని కల్పించే అధికరణం?

1) 243 E 2) 243 F 3) 243 G 4) 243 H

**11.** కిందివాటిలో 73వ రాజ్యాంగ సవరణ చట్టం లక్షణం కానిది ఏది?

1) గ్రామసభ 2) రాష్ట్ర ఎన్నికల సంఘం

3) రెండంచెల వ్యవస్థ 4) స్త్రీలకు సీట్లను రిజర్వ్ చేయడం

**12.** ఎవరి కాలంలో పంచాయతీలకు రాజ్యాంగ హోదా లభించింది?

1) రాజీవ్‌గాంధీ 2) చంద్రశేఖర్

3) వి.పి. సింగ్ 4) పి.వి. నరసింహారావు

**13.** మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రథమంగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?

1) రాజస్థాన్ 2) ఒడిశా 3) బిహార్ 4) కేరళ

**14.** స్థానిక స్వపరిపాలనా సంస్థల స్థాపన ఏడో షెడ్యూల్‌లోని ఏ జాబితా కిందికి వస్తుంది?

1) జాబితా – I 2) జాబితా – II 3) జాబితా – III 4) జాబితా – IV

**15.** 'పంచాయతీ ఏరియా' నిర్వచనాన్ని తెలియజేసే రాజ్యాంగ నిబంధన?

1) ఆర్టికల్ 243 A 2) ఆర్టికల్ 243 B 3) ఆర్టికల్ 243 4) ఆర్టికల్ 243 G

**16.** జడ్పీటీసీ సభ్యుల ఎన్నికకు సంబంధించిన బ్యాలెట్ పేపర్ ఏ రంగులో ఉంటుంది?

1) తెలుపు 2) పింక్/ ఊదా 3) ఎరుపు 4) నీలం

**17.** జిల్లా, మండల పరిషత్‌లలో కో ఆప్షన్ ఎవరికి ఉంటుంది?

1) షెడ్యూల్డ్ తరగతులకు మాత్రమే 2) గిరిజనులకు మాత్రమే

3) వెనుకబడిన తరగతులకు మాత్రమే 4) అల్పసంఖ్యాకులకు మాత్రమే

**18.** గ్రామ సర్పంచ్ రాజీనామా సమర్పించాలనుకుంటే లిఖితపూర్వక నోటీస్‌ను ఎవరికి సమర్పించాలి?

1) గ్రామపంచాయతీ 2) పంచాయతీ సెక్రటరీ

3) మండల అభివృద్ధి అధికారి 4) డివిజనల్ పంచాయతీ అధికారి

**19.** జిల్లా పరిషత్ అధ్యక్షుడిని ...

1) ప్రభుత్వం నామినేట్ చేస్తుంది 2) జిల్లా పరిషత్ సభ్యులు ఎన్నుకుంటారు

3) ముఖ్యమంత్రి నియమిస్తారు 4) జిల్లాలోని ఓటర్లు ఎన్నుకుంటారు

**20.** ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా కలెక్టర్ జిల్లాపరిషత్ సమావేశంలో ...

1) పదవి రీత్యా సభ్యులు 2) శాశ్వత ఆహ్వానితులు

3) ఉపాధ్యక్షులు 4) అధ్యక్షులు

**21.** గ్రామపంచాయతీలు విధించి వసూలు చేసే పన్ను?

1) ఆదాయ పన్ను 2) అమ్మకం పన్ను 3) వృత్తి పన్ను 4) ఇంటిపన్ను

**22.** చట్ట ప్రకారం క్రమం తప్పకుండా గ్రామపంచాయతీలను ఎవరు ఆడిట్ చేస్తారు?

1) భారత కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ 2) స్టేట్ ఆడిట్ సంచాలకులు

3) ట్రెజరీలు, లెక్కల శాఖ సంచాలకులు 4) అకౌంటెంట్ జనరల్

**23.** రాజ్యాంగంలో ఏ విభాగం సహకార సంస్థల గురించి ప్రస్తావిస్తుంది?

1) IX A విభాగం 2) IX B విభాగం 3) IX C విభాగం 4) IX D విభాగం

**24.** గాంధీజీ అధికార వికేంద్రీకరణకు మద్దతు తెలపడానికి కారణం?

1) వికేంద్రీకరణ ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజలకు భాగస్వామ్యం కల్పిస్తుంది.

2) భారతదేశంలో గతంలో అధికార వికేంద్రీకరణ జరిగింది.

3) వికేంద్రీకరణ పారిశ్రామిక ప్రగతికి దారితీస్తుంది.

4) వికేంద్రీకరణ మతతత్వ పోకడలను నివారిస్తుంది.

**25.** ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికలు ఎవరి పర్యవేక్షణలో జరుగుతాయి?

1) భారత ఎన్నికల సంఘం 2) రాష్ట్ర గవర్నర్

3) రాష్ట్ర ప్రభుత్వం 4) రాష్ట్ర ఎన్నికల సంఘం

**26.** గ్రామపంచాయతీలో వార్డుల సంఖ్యను ఏ ప్రాతిపదికపై నిర్ణయిస్తారు?

1) పంచాయతీ ఓటర్లు 2) పంచాయతీలో ఎస్సీ, ఎస్టీ ఓటర్లు

3) పంచాయతీ జనాభా 4) పంచాయతీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్లు

**27.** గ్రామపంచాయతీ ప్రధాన విధుల్లో లేనిది?

1) తాగునీటి సరఫరా 2) పారిశుద్ధ్య నిర్వహణ

3) తక్కువ వడ్డీకి రుణాలు 4) వీధి దీపాల నిర్వహణ

**28.** పంచాయతీ వార్షిక లెక్కలను సకాలంలో ఆడిట్ చేయించకపోతే .....

1) పంచాయతీకి నిధులు నిలిపివేస్తారు

2) సర్పంచ్ పదవిని కోల్పోతారు

3) సర్పంచ్‌కు జరిమానా విధిస్తారు

4) పంచాయతీ నిధులను డ్రా చేసే అధికారాన్ని నిషేధిస్తారు

**29.** ఎమ్మెల్సీ ఎన్నికల్లో పంచాయతీరాజ్ సంస్థల నుంచి ఓటు వేసే హక్కు ఎవరికి ఉంటుంది?

1) సర్పంచ్‌కు 2) ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులకు

3) సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు 4) సర్పంచ్‌లకు, వార్డు సభ్యులకు

**30.** వీధి కుక్కలను గ్రామం నుంచి నిర్మూలించే బాధ్యత ఎవరిది?

1) గ్రామపంచాయతీ 2) మండల పరిషత్

3) పశుసంవర్ధక శాఖ 4) పంచాయతీ సెక్రటరీ

**31.** పంచాయతీరాజ్ వ్యవస్థపై ఏర్పాటు చేసిన కమిటీ?

1) శ్రీకృష్ణ కమిటీ 2) ఉషామెహ్రా కమిటీ

3) జలగం వెంగళరావు కమిటీ 4) చక్రవర్తి కమిటీ

**32.** ఎన్నికల్లో ఓటు వేసిన వ్యక్తికి ఏ వేలుకు ఇంకు చుక్క గుర్తుపెడతారు?

1) కుడిచేయి చూపుడు వేలికి 2) కుడిచేయి మధ్య వేలికి

3) ఎడమచేయి మధ్య వేలికి 4) ఎడమచేయి చూపుడు వేలికి

**33.** ఆంధ్రప్రదేశ్‌లో తాలూకాలను రద్దు చేసి వాటి స్థానంలో మండల విధానాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి?

1) కోట్ల విజయభాస్కరరెడ్డి
2) ఎన్.టి. రామారావు
3) మర్రి చెన్నారెడ్డి
4) నాదెండ్ల భాస్కరరావు

**34.** మండల పరిషత్ ఉపాధ్యక్షుడి ఎంపిక ఎలా జరుగుతుంది?

1) మండల పరిషత్ అధ్యక్షుడు ఎంపిక చేస్తారు.
2) మండల పరిషత్ ఓటర్లు నేరుగా ఎన్నుకుంటారు.
3) మండల పరిషత్ సభ్యులు ఎన్నుకుంటారు
4) మండల అభివృద్ధి అధికారి నియమిస్తారు

**35.** 1996 పెసా (PESA) చట్ట ఏర్పాటు కోసం సిఫారసు చేసిన కమిషన్ ఛైర్మన్ ఎవరు?

1) బి.డి. శర్మ
2) దిలీప్ సింగ్ బూరియా
3) అశోక్ మెహతా
4) అరవింద్ పనగారియా

**36.** పంచాయతీల అకౌంట్ల నిర్వహణ, అకౌంట్ల తనిఖీలకు సంబంధించిన నిబంధనలను ఎవరు రూపొందిస్తారు?

1) రాష్ట్ర ఆర్థిక సంఘం
2) రాష్ట్ర శాసనసభ
3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
4) జిల్లా కలెక్టర్

**37.** 'పార్టీరహిత ప్రజాస్వామ్యం', 'సంపూర్ణ విప్లవం' అనే భావాలు ఎవరికి సంబంధించినవి?

1) గాంధీ
2) జయప్రకాశ్ నారాయణ
3) నెహ్రూ
4) వినోబా భావే

**38.** పంచాయతీరాజ్ అంటే ఏమిటి?

1) ఒక కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమం
2) ఒక సహకార ఉద్యమం
3) అది స్వయంపాలనకు సంబంధించిన పథకం
4) పైవేవీ కాదు

**39.** పంచాయతీరాజ్ సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వ్ చేసిన స్థానాలు మినహాయించి మిగిలినవాటికి ఎవరు పోటీచేయొచ్చు?

1) ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందినవారు
2) ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతరులు
3) ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నవారెవరైనా
4) స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు

**40.** పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి కేంద్రం రూపొందించిన పథకం ఏది?

1) మణిశంకర్ అయ్యర్ పంచాయతీ అభివృద్ధి పథకం
2) ప్రధానమంత్రి పంచాయతీ సశక్తీకరణ అభియాన్
3) రాజీవ్‌గాంధీ పంచాయతీ సశక్తీకరణ అభియాన్
4) మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం

**41.** పంచాయతీరాజ్‌కు సంబంధించి నరసింహం కమిటీ చేసిన సిఫారసు ఏది?

1) పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగబద్ధత కల్పించాలి.
2) ఈ సంస్థలకు కాలబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలి.
3) రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయాలి.
4) పైవన్నీ



www.eenadupratibha.net

**42.** పంచాయతీరాజ్‌కు సంబంధించి బి.పి.ఆర్. విఠల్ చేసిన ముఖ్య సిఫారసు ఏది?

1) పంచాయతీ ఎన్నికల్లో పార్టీరహిత పోటీ, పార్టీ గుర్తుల వినియోగంపై నిషేధం

2) 'జిల్లా ప్రజా పరిషత్' నుంచి 'ప్రజా' అనే పదాన్ని తొలగించాలి.

3) బ్యాలెట్ పత్రంలో పేర్లతోపాటు పైవారిలో ఎవరూకాదు అనే మరొక ఎంట్రీని చేర్చాలి.

4) పైవన్నీ

**43.** ఏ సంవత్సరాన్ని గ్రామసభల సంవత్సరంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది?

1) 2007-08 2) 2008-09 3) 2009-10 4) 2010-11

**44.** నోటిఫైడ్ పంచాయతీ (మేజర్ గ్రామపంచాయతీ) వార్షిక ఆదాయం ఎంత ఉండాలి?

1) రూ. 60,000 కంటే ఎక్కువ 2) రూ. 50,000 కంటే ఎక్కువ

3) రూ. 70,000 కంటే ఎక్కువ 4) రూ. 40,000 కంటే ఎక్కువ

**45.** నాన్ నోటిఫైడ్ పంచాయతీ (మైనర్ గ్రామపంచాయతీ) వార్షికాదాయం ఎంత ఉండాలి?

1) రూ. 30,000 కంటే తక్కువ 2) రూ. 40,000 కంటే తక్కువ

3) రూ. 50,000 కంటే తక్కువ 4) రూ. 60,000 కంటే తక్కువ

**46.** గ్రామపంచాయతీలను ఎవరు ఏర్పాటు చేస్తారు?

1) జిల్లా కలెక్టరు 2) జిల్లా పంచాయతీ అధికారి

3) పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ 4) గవర్నర్

**47.** కిందివారిలో గ్రామపంచాయతీ సమావేశాలకు శాశ్వత ఆహ్వానితుడు?

1) ఎం.పి.టి.సి. (MPTC) 2) పంచాయతీ సెక్రటరీ

3) మండల అభివృద్ధి అధికారి 4) మహిళా పంచాయతీ మెంబరు

**48.** ఒక వ్యక్తి ఒకే సమయంలో గ్రామపంచాయతీలోని వార్డుల్లో ఒకటి కంటే ఎక్కువ వార్డులకు...

1) పోటీ చేయొచ్చు

2) పోటీ చేయకూడదు

3) కలెక్టర్ అనుమతితో పోటీ చేయొచ్చు

4) జిల్లా పంచాయతీ అధికారి ఆమోదంతో పోటీ చేయొచ్చు

**జవాబులు**

1-4; 2-4; 3-1; 4-3; 5-4; 6-2; 7-2; 8-2; 9-2; 10-4; 11-2; 12-4; 13-1; 14-2; 15-3; 16-1; 17-4; 18-1; 19-2; 20-2; 21-4; 22-2; 23-2; 24-1; 25-4; 26-3; 27-3; 28-2; 29-2; 30-1; 31-3; 32-4; 33-2; 34-3; 35-2; 36-2; 37-2; 38-3; 39-2; 40-3; 41-4; 42-4; 43-3; 44-1; 45-4; 46-3; 47-1; 48-2.

**రచయిత: షేక్ పీర్‌సాహెబ్**